# వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత



పెగడపల్లి : ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఈశ్వర్



గొల్లపల్లి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- మంత్రి కొప్పు ఈశ్వర్
- పెగడపల్లిలో ఉచిత అంబులెన్స్ ప్రారంభం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన అమాత్యుడు

పెగడపల్లి, అక్టోబర్ 8: తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో గడ్డం రాజిరెడ్డి స్మారకార్థం అందజేసిన ఉచిత అంబులెన్స్‌ను మంత్రి ఈశ్వర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని, అన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, అనేక సంక్షేమ పథకాల అమలవుతున్నాయన్నారు. పెగడపల్లి మండల ప్రజలకు అత్యవసర సమయంలో అంబులెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నందున, ప్రత్యేక చొరవ తీసుకొని మండలానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించినట్లు మంత్రి పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభం

మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను మంత్రి ఈశ్వర్ ప్రారంభించారు. సుద్దపెల్లిలో రూ.35 లక్షలతో చేపట్టిన మన ఊరు మన బడి, రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, పలు కుల సంఘ భవనాలు, వెంగళాయిపేటలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. అలాగే నర్సింభునిపేటలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, ఎల్లాపూర్‌లో సీసీ రోడ్లు, కుల సంఘ భవనాల నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ శోభ–సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ రాజేందర్‌రావు, జిల్లా వైద్యాధికారి శ్రీధర్, మండల వైద్యాధికారి నరేశ్, సర్పంచులు శ్రీనివాస్, బాబుస్వామి, కరుణాకర్‌రెడ్డి, సులోచన, అంజమ్మ, హారిక, ఎంపీటీసీలు రవీందర్, రజిత, విండో అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, వెంకన్న, యూత్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, రాజశేఖర్‌గౌడ్, నాయకులు కరుణాకర్‌రావు, ఆనందం, రాజిరెడ్డి, స్వామి, రాజు, విజయ్‌యాదవ్, ప్రవీణ్‌రావు, లోకేశ్, ప్రదీప్, సంతోష్ తదితరులున్నారు.

### మంత్రి సమక్షంలో చేరిక

మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్ లో చేరారు. ఏడుమోటలపల్లి తండాకు చెందిన యూత్ నాయకుడు నగావత్ జీవన్‌నాయక్, ఐతుపల్లికి చెందిన గడ్డం చంద్రయ్య, నల్లాల మల్లేశం, నామపూర్ మాజీ ఉప సర్పంచ్ దప్పు నర్సయ్య, నందగిరికి చెందిన బీజేపీ నాయకులు ఇటిక్యాల రాజేందర్, తౌటు కనకయ్య, రేగుల చంద్రయ్య, కోయిల్ల సాగర్, కనకరాజ్, తిరుపతి, రాజేశం వారి అనుచరులు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గొల్లపల్లి, అక్టోబర్ 8: గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లాడి వేణు 20 మంది అనుచరులతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం బుగ్గారంలో మంత్రి పర్యటించగా అక్కడ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తాను తుది శ్వాస విడిచే వరకు కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు. తాను పదవి ఉందని ఏనాడూ గర్వపడలేదని, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాటుపంచుకుంటున్నానన్నారు. తాను పదవుల కోసం పార్టీలను వీడలేదని, ఉద్యమం నుంచి తుది శ్వాస విడిచే వరకు ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. ప్రజలు మరోసారి తనను గెలిపించాలని కోరారు.

### వెల్గటూర్‌లో..

వెల్గటూర్, అక్టోబర్ 8: రాజక్కపల్లి, వెల్గటూర్, వెంకటాపూర్, పాశిగామ గ్రామాల్లో రూ.2.50 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలోనే రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిపారన్నారు. 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ దేశాన్ని అన్ని రంగాల్లో అదోగతి పాలుచేసిందని దుయ్యబట్టారు. ఇప్పుడు మాయమాటలు చెప్పి మోసం చేయడానికి మళ్లీ వస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికార దాహంతోనే అమలుకు నోచుకోని వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీ హారిక, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, సర్పంచులు తదితరులున్నారు.

### 120 మందికి మైనార్టీలకు ఆర్థిక సాయం

ధర్మపురి, అక్టోబర్ 8: ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం 120 మంది మైనార్టీలకు ఒక్కొక్కరికీ లక్ష చొప్పున రూ.1.20కోట్ల విలువైన ఆర్థిక సాయం చెక్కులను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమంలో భాగంగా సీఎం కేసీఆర్ రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించారన్నారు. మైనార్టీ సహకార సంస్థ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వందశాతం సబ్సిడీతో ఆర్థికసాయాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించిన ఈ సాయాన్ని వ్యాపారాలకు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇతర వర్గాలతో సమానంగా మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో శ్రద్ధ వహిస్తున్నారన్నారు. గౌరవ వేతనం పొందే ఇమామ్‌లు–మౌజమ్‌ల సంఖ్య పెం పు వంటి హామీలను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ అరుణ, ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌కుమార్, కౌన్సిలర్లు యూనస్, మైనార్టీ నాయకులు అలీం, ఆసిఫ్, ఇక్రామ్, షబ్బీర్ పాల్గొన్నారు.



అంతర్గాంలో బైపాస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

## రాష్ట్రంలో సర్కారు బడులకు కొత్తకళ

- మన ఊరు.. మన బడితో మారుతున్న రూపురేఖలు
- జగత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 8: రాష్ట్రంలోని సర్కారు బడులు కొత్తకళ సంతరించుకుంటున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం అంతర్గాం గ్రామం నుంచి తాటిపల్లి బైపాస్ వరకు రూ.కోటి నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాన, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.70 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వడ్డెరకాలనీ గ్రామంలో రామాలయంలో రూ.5 లక్షలతో అదనపు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో సర్కారు బడులను సరికొత్త రూపులోకి తీర్చిదిద్దాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మొదటి విడుతలో జగిత్యాల నియోజక వర్గంలో 75 పాఠశాలలను ఎంపిక చేశామని చెప్పారు. నియోజకవర్గంలోని ఆలయాలకు నిధులు కేటాయించే అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గతంలో అంతర్గాంలో నీటి సమస్య అధికంగా ఉండేదని, కాళేశ్వరం నీటితో రాంపూర్ పంప్‌హౌస్ ద్వారా అంతర్గాం చెరువులోకి నీటిని తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నక్కల రాధ–రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు బోనగిరి నారాయణ, రాజమణి, గంగాధర్, నాడెం రత్నమాల, శంకర్, భూపెల్లి శ్రీనివాస్, నోముల శేఖర్ రెడ్డి, నాగవ్వ, జోగయ్య, స్వామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మధురానగర్‌లో వ్యాపారులతో ఆత్మీయ సమ్మేళనం



నాగిరెడ్డిపూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 8: వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మధురానగర్ చౌరస్తాలోని వ్యాపారులతో ఆదివారం కురిక్యాల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపార, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్న గంగాధరను మున్సిపాలిటీ చేస్తామన్నారు. మధురానగర్‌లో ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని, రైతులు, వ్యాపారుల కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నానని, ఎన్నికల సమయంలో వచ్చిపోయే వారిని ప్రజలు నమ్మవద్దని, స్థానికంగా ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

### *సీఎం కేసీఆర్‌తోనే గ్రామ స్వరాజ్యం*

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. నాగిరెడ్డిపూర్‌లో వైకుంఠధామం, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా సామగ్రిని స్థానిక క్రీడాకారులకు, బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేశారు. పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రీడా ప్రాంగణాలకు సామగ్రిని, మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి, సర్పంచులు పంజాల లక్ష్మి, వేముల దామోదర్, నాయకులు వేముల అంజి, రామిడి సురేందర్, రేండ్ల శ్రీనివాస్, వ్యాపారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఆహ్లాదం పంచేందుకే

# బోట్ సౌకర్యం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మెట్‌పల్లి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్‌లో ఏర్పాటు



బోట్‌లో విహరిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సంజయ్ కల్వకుంట్ల, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్

మారుతీనగర్, అక్టోబర్ 8: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు పెద్దచెరువు మినీ ట్యాంక్ బండ్‌లో బోట్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణ శివారులోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌లో రూ.9 లక్షలతో ఏర్పాటు చేసిన బోట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ కొమిరెడ్డి శ్రీనివాస్ పలువురు ప్రజాప్రతినిధులు బోట్‌లో విహరించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట

కోరుట్ల, అక్టోబర్ 8: తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాజీపురా కాలనీకి చెందిన దివ్యాంగురాలు నజియా బేగం అనే దివ్యాంగురాలికి ప్రభుత్వం మంజూరు చేసిన స్కూటీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దివ్యాంగుల సాధక బాధకాలు తెలిసిన సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ. 4016 పింఛన్ అందిస్తున్నారన్నారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపాలన్నదే సీఎం అభిమతమన్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, బీఆర్‌ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్లు గంధం గంగాధర్, సజ్జు, నాయకులు బాబా, సనావొద్దీన్, జాల వినోద్, తదితరులున్నారు.